29.01.2023
అమరావతి

వరుసగా మూడో ఏడాది జగనన్న చేదోడు

రజక, నాయీబ్రాహ్మణ, దర్జీ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మల సంక్షేమం కోసం శ్రీ వైఎస్ జగన్ ప్రభుత్వం అందిస్తున్న కానుక

రాష్ట్రవ్యాప్తంగా 3,30,145 మంది అర్హులైన రజక, నాయీబ్రాహ్మణ, దర్జీ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ. 330.15 కోట్ల ఆర్థిక సాయాన్ని పల్నాడు జిల్లా వినుకొండలో నేడు ( 30.01.2023, సోమవారం) బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న సీఎం శ్రీ వైఎస్ జగన్

జగనన్న చేదోడు – షాపులున్న రజకులు, నాయీబ్రాహ్మణులు, దర్జీలకు ఏటా రూ. 10 వేల చొప్పున నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఇప్పటికే ఒక్కొక్కరికి రూ. 30,000 ఆర్థిక సాయం అందించిన శ్రీ వైఎస్ జగన్ ప్రభుత్వం

నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఈ మూడేళ్ళలో కేవలం ఈ పథకం ద్వారా శ్రీ వైఎస్ జగన్ ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 927.39 కోట్లు

లంచాలకు, వివక్షకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, గ్రామ, వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితా డిస్‌ప్లే చేసి, సోషల్ ఆడిట్ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక, ప్రతి ఒక్కరికీ అర్హత ఉంటే మిస్ కాకుండా అందించాలని తపన పడుతున్న శ్రీ వైఎస్ జగన్ ప్రభుత్వం, అర్హులై ఉండి పొరపాటున, ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి కూడా మరో అవకాశం కల్పిస్తూ జూన్, డిసెంబర్‌లలో లబ్ధిని అందజేస్తున్న శ్రీ వైఎస్ జగన్ ప్రభుత్వం

షాపులున్న 1,67,951 మంది టైలర్లకు రూ. 167.95 కోట్ల లబ్ధి
షాపులున్న 1,14,661 మంది రజకులకు రూ. 114.67 కోట్ల లబ్ధి
షాపులున్న 47,533 మంది నాయీబ్రాహ్మణులకు రూ. 47.53 కోట్ల లబ్ధి

వీరికి మంచి జరగాలని ఏటా రూ. 10 వేల ఆర్థిక సాయం

జగనన్న చేదోడు పథకం క్రింద ఇప్పటివరకు అందించిన లబ్ధి

2020 – 21లో లబ్ధిదారుల సంఖ్య 2,98,122 సాయం రూ. 298.12 కోట్లు
2021 – 22లో లబ్ధిదారుల సంఖ్య 2,99,116 సాయం రూ. 299.12 కోట్లు
2022 – 23లో లబ్ధిదారుల సంఖ్య 3,30,145 సాయం రూ. 330.15 కోట్లు
మొత్తం రూ. 927.39 కోట్లు.